కథ

**ఆరోజు మధ్యాహ్నం మూడుగంటలకి తనింట్లో జరుగుతున్న కిట్టీ పార్టీలో హడావుడిగా వుంది శ్యామల. తన పుట్టిన రోజుక్కొనుకున్న రవ్వల దుద్దులు, దసరా పండక్కి కొనుక్కున్న బెనారస్ సిల్కుచీర అందరి ముందూ గొప్పగా ప్రదర్శిస్తోంది. అంతలో సడెన్‌గా రింగయిన ఫోన్‌ని విసుగ్గా లిఫ్ట్ చేసి "హలో! శ్యామలనే మాట్లాడుతున్నాను ఎవరూ? నువ్వా సుశీలా! తిరుపతి నుండి మాట్లాడ్తున్నావా? ఆ అలాగే రండి.**

# క్షమయా ధరిత్రి

సాయంత్రం మావారి ఫ్రెండు కూతురి డాన్స్ ప్రోగ్రాంకి వెళ్ళాలనుకున్నాం, ఆ..అదేం లేదు. మానేస్తాంలే. ఆ కొంచెం బిజీగా వున్నాను. మీరొచ్చాక అన్నీ మాట్లాడతాలే..వుంటా'' అంటూ ఫోన్ క్రెడిల్ చేసి, అప్పటివరకూ తనవైపు వుత్సుకతతో చూస్తున్న పార్టీ మెంబర్స్‌ని వుద్దేశించి ''ఆ ఏం వుంది? ఈ సిటీల్లో వుండే వాళ్ళందరం కామన్‌గా ఎదుర్కొంటున్న సమస్యే. సాయంత్రం మా కజిన్ ఫ్యామిలీతో దిగుతుందిట మా యింట్లో. తిరుపతొచ్చార్ట. అట్నుంచి మా యింటికొచ్చి, నాల్రోజులు మా యింట్లో ఫ్రీ బోర్డింగ్, లాడ్జింగ్ దొరుకుతాయి కనుక, ఈ చెన్నై సిటీ కూడా చూసి పోతారు. అదీ సంగతి'' వివరించింది.

ప్రతి నెలా ఒకరింట్లో జరిగే ఆ కిట్టీ పార్టీలో వారు కొత్తగా కొనుక్కున్న చీరలు, నగల ప్రదర్శనే వుంటుంది. ఇక వీళ్ళ పార్టీల్లో జాయినవని ఎంప్లాయీస్ అయిన ఆ ఎపార్ట్‌మెంట్‌లోని లేడీస్ గురించీ, టీవీలో వాళ్ళు చూస్తున్న సీరియల్స్ గురించీ పనికిరాని చాటింగ్స్‌తో ఎంజాయ్ చేస్తుంటారు.

★ ★ ★

శ్యామల మేనమామ కూతురు సుశీల. ఇద్దరూ ఒకే ఈడు వారైనా, ధనిక కుటుంబంలో పుట్టిన శ్యామల బ్యాంకు ఆఫీసరైన కరుణాకర్‌ని చేసుకుంటే, స్కూల్ మాస్టరైన కారుణ్యమూర్తి ముగ్గురు కూతుళ్ళలోకీ పెద్దదైన సుశీల దండిగా కట్నకానుకలిచ్చి, పెద్ద సంబంధాలు తేలేని తండ్రి అసమర్థతకి తలవంచి, ఓ చిన్న ప్రైవేట్ కంపెనీలో గుమస్తాగా పనిచేసే, తమ దూరపు బంధువు శంకర్రావుకి ఇల్లాలయింది. పెళ్ళైన మూడేళ్ళకి రెండవసారీ కొడుకునే కన్న సుశీలను మొదటిసారి పురిటికి పుట్టింటికొచ్చిన శ్యామల చూడటానికొచ్చింది. ''మళ్ళీ అబ్బాయే పుట్టాడు శ్యామలా!'' అన్నది కొంచెం దిగులుగా సుశీల.

''ఆడపిల్ల పుట్టి, ఈ దరిద్రమంతా తలకెత్తుకోలేదనా సుశీలా? ఆడపిల్లకి అచ్చట్లు, ముచ్చట్లు ఎక్కువ. మగపిల్లలైతే తిండీ బట్టా ఇవ్వగల్గితే చాలు. గాలికైనా పెరుగుతారు'' అన్న శ్యామల మాటలు ఆడపిల్ల పుట్టలేదన్న బాధకంటే, రెట్టింపు బాధించాయి సుశీలను.

సుశీల బాబాయి కూతురి పెళ్ళిలో కల్సింది శ్యామల. ఏ పెళ్ళి పేరంటాల్లో ఐనా సరే, శ్యామల ఖరీదైన చీరలు, నగలతో డాంబికంగా మాట్లాడుతూ, తన చుట్టూ వున్న వారిని ఆకట్టుకునేలా వుండేది. వంటిమీద చిన్న యెత్తు బంగారంగానీ, ఖరీదైన బట్టలుగానీ లేని సుశీల పెళ్ళి పన్లలో పాల్గొంటూ, పలకరించిన వారితో వినయంగా మాట్లాడుతూ ఒద్దికగా వుండేది. 'బీదరాలికి ఒద్దికే ఆభరణమనీ' వచ్చిన చోటల్లా చాకిరీ చేసి, వాళ్ళనీ వీళ్ళనీ ఆకట్టుకుని, వెళ్ళేటప్పుడు తగుళ్ళూ, మిగుళ్ళూ మూట గట్టుకుపోతుంది. ఏం చేస్తుంది పాపం! దాని పరిస్థితలాంటిది. అనేది సుశీల వినేలాగానే. అది తన పట్ల ఆమెకున్న జాలో, సానుభూతో, వెటకారమో తెలియక విలవిల్లాడేది సుశీల.

★ ★ ★

భర్త సంపాదనెంత తక్కువైనా, అసంతృప్తి మనసులోకి రానీయక, ఆర్థికంగా తనివ్వగల చేయూతనిస్తూ పొదుపుగా సంసారరథం లాక్కొస్తూ భర్తకు అండగా నిలబడింది సుశీల. 'నీలాంటి తోడుంటే చాలు సుశీ జీవితంలో ఎలాంటి ఒడుదుడుకులైనా తట్టుకుని, ముందుకి సాగటానికి!' అనేవాడు శంకర్రావు సుశీల సహనం. ఓర్పు, నేర్పు చూసి. ఆ ఒక్క కాంప్లిమెంటుకే వెయ్యి ఏనుగుల బలం, వంద తులాల బంగారం దొరికినంతగా సంతోషపడేది ఆమె. కష్టం తప్ప సుఖమెరుగుని, ఆమె అదృష్టవశానేనేమో, కొడుకులిద్దరూ చదువులో ఎప్పుడూ మెరిట్‌లోనే వుండేవాళ్ళు. ఆమె తీరికగా వున్నప్పుడు, కొడుకులిద్దరూ చెంతచేరి, చెరోవైపు కూర్చున్న వేళల్లో చిన్నప్పుడు తామెంతటి లేమిలో పెరిగారో, ఈనాటివరకు అది తననెలా తరుముకొచ్చిందో, దానివల్ల తానెన్ని అవమానాల్ని మోసిందో వివరిస్తూ ''మీ జీవితాలిలా కాకూడదు. మీరు బాగా చదువుకుని, వున్నతమైన వుద్యోగాలు పొంది. 'నవ్విన నాప చేనే పండిందని పించుకోవాలి. మనల్ని చూసి, నవ్విన వాళ్ళ ముందు ఘనంగా తలెత్తుకు తిరగాలి. ఆ మంచి రోజు మీవల్లే వస్తుంది'' అంటూండేది. ఆ క్షణాల్లో తల్లి కళ్ళల్లో కదిలే ఆశల్నీ, ఆకాంక్షల్నీ తాము నిజం చేసి తీరాలని తమ మనసుల్లో శపథాలు చేసుకునేవారు శ్రవణ్, సమీర్‌లు.

★ ★ ★


కరుణాకర్, శంకర్రావులు లోకాభిరామాయణం మాట్లాడుకుంటున్నారు మధ్యలో టీవీలో వార్తలు చూస్తూనే. సారిక, స్రవంతి శ్రవణ్‌కి వచ్చిన మార్కుల గురించి, వాళ్ళ చదువుల గురించీ వాళ్ళ గదిలో డిస్కషన్‌లో వున్నారు. రాత్రి వంటలో కిచెన్‌లో శ్యామలకి సహాయం చేస్తోంది సుశీల. ఎక్కువభాగం పనంతా సుశీలతోనే చేయిస్తూ, ''వంటరి కాపురం అలవాటై మొదట్నుంచీ, నల్గురు అతిథులొస్తే, చెయ్యలేక హైరానా పడ్తాను సుశీలా! నీలాగా పెద్ద పెద్ద వంటలవీ చేయలేను'' అన్నది శ్యామల.

రాత్రి భోజనాలయ్యాక- ''మా శ్రవణ్‌కిక్కడ ఐ.ఐ.టి.లో సీటొచ్చింది శ్యామలా. వాడిని హాస్టల్‌లో వుంచి, చదివించటం మా తలకి మించిన భారమే. వచ్చే సంవత్సరం మావారి కంపెనీ బ్రాంచి, ఇక్కడొకటి ఓపెన్ చేస్తున్నారు. తనని ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయమని అప్లై చేసుకున్నారు. అప్పుడు మా కాపురం ఇక్కడికి షిఫ్ట్ చేసుకుంటాము. మాకూ వాడికీ ఇబ్బంది లేకుండా. ఈ ఒక్క ఏడూ శ్రవణ్‌కి మీ ఇంట్లో ఆశ్రయమిస్తే మీ రుణం వుంచుకోము శ్యామా! ఈ సిటీ కాస్ట్ ఆఫ్ లివింగ్ తెల్సి, వూరికే వుంచుకోమనం. తృణమో, ఫణమో ముట్టచెబుతాం'' ప్రాధేయ పూర్వకంగా అన్నది సుశీల.

''ఏం మాట్లాడ్తున్నావు సుశీలా! మాది పూటకూళ్ళ ఇల్లనుకున్నావా? మీవాడికి తిండి పెట్టలేని దరిద్రులమనుకున్నావా? మాకు ఇద్దరు వయసొస్తున్న ఆడపిల్లలున్నారు. మీవాడిని ఇంట్లో వుంచుకుంటే, భవిష్యత్తులో లేనిపోని సమస్య లెదురవుతాయి. ఈ కాలం కుర్రాళ్ళ పోకడలు చూస్తే భయమేస్తోంది. అయినా ఇప్పుడు మీ వాడిని ఇంట్లో





అట్టే
పెట్టుకుంటే రేపట్నుండీ మన బంధుగణంలో అందరూ తయారవుతారు మా యింట్లో ఆశ్రమం కోసం. అప్పుడు మా యిల్లు నిజంగా పూటకూళ్ళ కొంపా, నేనో వంటలక్కలాగానూ తయారవుతాము. అందుచేత ఇలాంటి ఆబ్లిగేషన్స్ పెట్టుకోదల్చుకోలేదు. పోయినేడాది మా ఆడబడుచు కొడుకును మా యింట్లో వుంచుకోమంటేనే 'సారీ' చెప్పేశాం. ఇప్పుడు మీవాడ్ని వుండమంటే ఏం బాగుంటుంది చెప్పు? ఐ.ఐ.టిలో సీటు సంపాదించిన మీవాడికి సహాయం చేయలేకపోతున్నందుకు బాధగానే వుంది సుశీలా! కానీ ఏం చేస్తాం? అంత్యనిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలన్నారు. ఇక్కడ పేయింగ్ గెస్ట్ ఎకామడేషన్స్ బోల్డు వున్నాయి. అదేదన్నా ఏర్పాటు చేస్తాంలే. ఇలా అంటున్నందుకేమీ అనుకోకు సుశీలా!'' అన్నది శ్యామల.

శ్యామల మాటలకు ఖిన్నురాలైంది సుశీల. 'నా కొడుకునెంత క్రమశిక్షణలో పెంచానో తనకి తెలీదూ? ఇంత విశాలమైన ఈ ఇంట్లో వాడిక్కాస్త చోటీయలేరా? పేయింగ్ గెస్ట్గా ఎక్కడైనా వుంచమన్న వుచిత సలహా తను చెప్పడం దేనికి? ఎంతటి లేమిలో అవస్థలు పడినా ఎప్పుడూ ఏ సహాయం అర్థించ లేదు తనని. రక్త సంబంధం వున్న బంధువుగా ఇన్నేళ్ళకీనాడు తొలిసారిగా అడిగి లేదనిపించుకున్నాను. ఐశ్వర్యం కప్పిన మత్తుతో శ్యామల బంధుత్వాలు, బాంధవ్యాలు కూడా మరచిపోతోంది. చిన్ననాడు కలిసిమెలిసి తిరిగి ఆడుకున్న వాళ్ళంగాదూ! వాళ్ళమ్మ పుట్టిల్లు మాదికాదూ? శ్రవణ్
వాళ్ళింట్లో వుంటే, భవిష్యత్తులో అందమైన తన కూతుళ్ళనెక్కడ వలలో వేసుకుంటాడోనన్న భయం కాబోలు! అడిగి, లేదనిపించుకున్న ఆత్మాభిమానం గాయపడగా అర్థరాత్రి దాటుతున్నా నిద్రకి దూరమైంది సుశీల.

మరునాడు బయల్దేరుతున్న సుశీలకు బొట్టు పెట్టి జాకెట్ పీసన్నా చేతిలో పెట్టలేదు. ఇన్నాళ్ళకి ఇంటికొచ్చిన తనకి కాటన్ చీరన్నా పెడ్తుందిలే అని ఆశించిన సుశీలకి శ్యామల నిరాదరణ బాధ కల్గించింది. ''శ్రవణ్! ఏదన్నా అవసరమైతే, ఫోన్ చేసిరా! వూళ్ళోనే వుంటాంగా!'' అన్న శ్యామల వంక 'నాకొడుకు అభిమానంలో నాకంటే నాలుగాకులు ఎక్కువే చదివాడు శ్యామలా! నువ్వు రమ్మన్నా, వాడు
రాడులే!' అన్నట్లు చూసింది సుశీల.

''నీకు హెల్ప్ చేయగల్గీ, చేయలేకపోతున్నందుకు సారీ శ్రవణ్! -సారిక'' అని రాసిన చిన్న స్లిప్ తన జేబులో దొరికితే తల్లికి తెలీకుండా దాచేసుకున్నాడు శ్రవణ్.

★ ★ ★

శ్యామల గర్వం, అతిశయం తెల్సినవారే ఐనందున బంధువుల్లో ఆమె స్థాయికి తగ్గ వారు తప్ప, క్రింది స్థాయి వాళ్ళెవరూ ఆమె ఇంటికి వెళ్ళి, ముచ్చటగా మూడు పూటలుండేవారు కాదు. ఆమె అతిశయంతోబాటే ఐశ్వర్యమూ పెరిగింది. కరుణాకర్ చేస్తున్న బ్యాంకు వుద్యోగం వి.ఆర్.ఎస్. పేరున వదిలేసి, ముగ్గురు పార్ట్నర్స్తో కల్సి ఫైనాన్స్ వ్యాపారం మొదలెట్టి, రెండు చేతులా సంపాదించాడు. దాంతో శ్యామల తన ఇంటికే

**శ్రీపాద విజయలక్ష్మీ ప్రసాద్**

## సంగీతమే ప్రధానం

**ఇప్పటి సంగీతం గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. అలనాటి సంగీత దర్శకులు అందించిన సంగీతం ఇప్పుడు ఓ మధురస్వప్నం లాంటిది. బాలీవుడ్‌కి చెందిన అలనాటి సంగీత దర్శకుడు కీ.శే మదన్ మోహన్ ట్యూన్స్ అందించేందుకు నడుం బిగించాడు యాష్‌చోప్రా. దర్శక నిర్మాతగా ఆయన నిర్మిస్తున్న సినిమా షూటింగ్ ఇప్పుడు శరవేగంగా జరుగుతోంది. ముంబయ్‌లో రెండో దఫా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా సంగీతమే ప్లస్ పాయింట్ అవుతుందంటున్నారు. అందాలతారలు ప్రీతిజింతా, రాణీ ముఖర్జీలు నటిస్తున్న ఈ సినిమాలో షారూక్ ఖాన్ హీరో. సంగీతానికి తగ్గట్టుగా వీరి అందచందాలు కూడా ప్రేక్షకుల్ని అలరిస్తాయంటున్న మాట ఎంతవరకూ నిజమో సినిమా రిలీజ్ అయ్యాక గానీ తెలియదు.**



చుట్టాలొచ్చినా, 'తెప్పలుగ చెఱువు నిండినపుడే, కప్పలు పదివేలు చేర్తా' యన్న సత్యాన్ని గుర్తెరిగి, వారిని చులకన చేసి, మర్నాడే తిరుగు ప్రయాణం కట్టేలా చేసేది. తన వైపు బంధువుల్నేగాక, భర్త అయిన కరుణాకర్ వైపు బంధువుల్నీ అలాగే చూసేది. ఆ వచ్చిన వాళ్ళు తమతో సమాన స్థాయిలోనో, పై స్థాయిలోనో వుంటే మాత్రం ఆదరంగా ఆహ్వానించేది.

★ ★ ★

కొందరికి సుఖసంతోషాలని మోసుకుని కాలం వేగంగా కరిగిపోయినట్లనిపిస్తే, ఇంకొందరికి కష్టాలని మోసుకుని భారంగా కదులుతున్నట్లనిపిస్తుంది. కాలగమనమొక్క రీతిగానే సాగినా, మనుషుల స్థితిగతుల్లోని తారతమ్యాల వల్ల, దాని తీరు విభిన్నంగా తోస్తుంది ఆయా వ్యక్తులకి. గత్యంతరం లేని స్థితిలో, సుశీల పుస్తె, పూస కూడా అమ్ముకుని, అప్పులు చేసి, శ్రవణ్‌ని హాస్టల్‌లో వుంచి, చదివించారు సుశీల, భర్త శంకర్రావులు. మూడేళ్ళ కాలం భారంగా గడిచినా, ఫైనల్ ఇయర్‌లోనే ఓ మల్టీనేషనల్ కంపెనీ క్యాంపస్ సెలక్షన్‌లోనే నెగ్గి, వుద్యోగం సంపాదించాడు శ్రవణ్. రెండేళ్ళలో అప్పులన్నీ తీర్చేసి, ముంబైలో స్వంత ఫ్లాట్‌కొని, రిటైరయిన తల్లి దండ్రులను తన దగ్గరికి తీసికెళ్ళాడు.

★ ★ ★

ఈ కాలగమనంలో ఎవరిబళ్ళు ఎప్పుడు ఓడలవుతాయో, ఎవరి ఓడలు ఎప్పుడు బండ్లవుతాయో చెప్పలేమన్నట్లు, కరుణాకర్ పార్టనర్స్ అతడిని, కష్టమర్స్‌ని ముంచేసి, రాత్రికి రాత్రి దాడి చేసి, కుటుంబ స్థితిని తలక్రిందులు చేశాయి. బంధువుల్లో ఎవరూ ఆమెని సానుభూతిగానైనా పరామర్శించలేదు. ఐశ్వర్య గర్వంతో అందరినీ చులకన చేసిన శ్యామలకు బంధువుల్లో సానుభూతి కూడా కరవైంది. ఎండకన్నెరుగని శ్యామల పెద్దకూతురు సారిక వుద్యోగంలో చేరి, చేయూత నిస్తోంది ఆ కుటుంబానికి.

★ ★ ★


తల్లి కన్న కలల్నీ, ఆమె ఆకాంక్షల్నీ నిజం చెయ్యడమే ధ్యేయంగా పెట్టుకున్న శ్రవణ్ పట్టుదలతో, అకుంఠిత శ్రమతో తన ధ్యేయాన్ని చేరుకున్నాడు. ఈరోజు సుశీలను చూసిన వాళ్ళు.. ఆమె అదృష్టానికి అబ్బురపొందుతున్నారు.

ఆరోజు సుశీల, శంకర్రావుల పెళ్ళిరోజు. పొద్దున్న తొమ్మిది గంటలకంతా తయారై గుడికి బయల్దేరారు. శ్రవణ్ నెక్లెస్ బాక్సు తెరచి, తల్లి ముందుంచి-

''నీకు నచ్చిందామ్మా! రాత్రే కొన్నాను. నిన్ను సర్‌ప్రయిజ్ చేయాలని, ఇప్పటివరకూ చూపించలేదు'' అన్నాడు.

''ఈ వయసులో ఇపుడీ ఆర్భాటాలు నాకెందుకన్నా! ముప్ఫయ్యేళ్ళొస్తున్నాయి. పెళ్ళి చేసుకోమంటే వినవు. ఇవన్నీ నా కోడళ్ళు పెట్టుకుంటే, చూసి సంతోషిస్తా'' కొడుకు ముఖంలోకి అభిమానంగా చూస్తూ అన్నది సుశీల. కొడుకు తనపట్ల చూపిస్తున్న అభిమానానికీ, ప్రేమకూ ఆమె మనసు ఆర్ద్రమయింది.

''అమ్మా! ఇవన్నీ అనుభవించాల్సిన వయసులో మీ జీవితమంతా మాకోసం త్యాగం చేసారు. ఆ




డిపాజిట్స్ చేతబట్టుకుని పరారయ్యారు. దొరికిన కరుణాకర్ ఆస్తు లని కోర్టు జప్తు చేసింది. ఈ షాక్ భరించలేని కరుణాకర్‌కి బి.పి.రైజ్ అవటం వల్ల, పెరాలసిస్ స్ట్రోక్ వచ్చింది. సమస్యలొక్కసారిగా ఆ కుటుంబం మీద


త్యాగఫలం ఇప్పుడు చేతికి వచ్చి, మేం ప్రయోజకులమై అన్నీ సమకూర్చగల్గిన స్థితిలోకొచ్చాం. ఇప్పుడు మా తృప్తి కోసమైనా నువ్వు మంచి చీరల్లో, నగల్లో ఘనంగా వుండాలి. సమీర్‌కి కూడా మంచి ఉద్యోగం వచ్చింది. ఇప్పుడు నీకేం లోటు లేదు కదా'' అంటూ బీరువా తీసి పెద్ద గొలుసు,

బంగారు గాజులు కూడా తెచ్చి, తల్లితో అలంకరిం పచేసి, తృప్తిగా తల్లిని చూసుకుని ''నిన్నిలా చూడాలనేనమ్మా! ఆనాడు మేం పడిన శ్రమా, తపనా అన్నీ. అవీనాటికి సఫలమయ్యాయి. నా ఆఖరి టార్గెట్, కారు కూడా కొనేశానుగా. ఇక పెళ్లికి ఓకే'' అంటున్న కొడుకుని చూసి, శారద, శంకర్రావుల కళ్లు తృప్తిగా మెరిశాయి. పదేళ్ల క్రితం తన పెద్దమ్మ కూతురి పెళ్లిలో మెడలో పసుపు తాడు, చేతులకి మట్టి గాజులతో వున్న తనని చూసి, శ్యామల నలుగుర్లోను వుండగా వెటకారంగా ''అదేమిటే, సుశీలా! బొత్తిగా పౌరోహిత మ్మొత్తయిదువులా! కనీసం పుస్తెలతాడన్నా బంగారంది చేయించుకోలేదా! లేక పైసా పైసా కొడుకుల కోసం కూడబెడ్తున్నావా?'' తన చేతికున్న రాళ్ల వంకీని సవరించుకుంటూ అన్న మాటలు గుర్తుకొచ్చి, కళ్లలో తిరిగిన నీళ్లు చూసి, అమ్మ తమని చూసి ఆనందబాష్పాలు రాలుస్తోందని, శ్రవణ్, సమీర్‌లు సుశీలకి చెరోపక్క చేరి కళ్లు తుడిచారు.

శ్యామల ఆరోజుల్లో తనని చేసిన అవమానాలు, అన్న మాటలు ఎంత వద్దనుకున్నా, అప్పుడప్పుడు ఇలా పిలవని చుట్టంలా చుట్టుముట్టి, మనసుని మళ్లీ మళ్లీ గాయం చేస్తూనే వున్నాయి. శ్రవణ్‌కీ, శంకర్రావులిద్దరికీ తెలుసు, సుశీల కళ్లు అకస్మాత్తుగా చెమ్మగిలిన కారణమే బాధాకరమైన జ్ఞాపకాలో జ్ఞప్తికి రావడమని. కానీ, వాటిని కదిలించి, ఆమె మనసుని మరింత కలతబార్చటమెందుకని, తెలియనట్టుంటారు. ఈనాటి శ్యామల స్థితిగతుల గురించి తెలిసినా, ఎందుకో వెళ్లి తనని ఓదార్చాలి అనిపించటంలేదు. కన్నూ మిన్నూ కానని ఆ ధన సంబంధాలొస్తున్నాయి. ''ఈ ఏడెలాగైనా శ్రవణ్ పెళ్లి చేసేయాలి'' అనుకున్నారు సుశీల, శంకర్రావులు, పెళ్లిసంబంధాల తాలూకు ఫొటోలు, జాతకాలు వున్న కవర్లని విప్పి చూస్తూ.

ఇంతలో కాలింగ్ బెల్ మోగడంతో, లేచి తలుపు తీసిన సుశీల గుమ్మంలో వున్న వ్యక్తిని చూసి, అవాక్కై నిలబడిపోయిందో క్షణం. విచక్షణ మేల్కొన్న మరుక్షణం- ''కబురు కాకరకాయ లేకుండా, సర్‌ప్రయిజ్ విజిట్ చేద్దామనుకున్నావా శ్యామలా! ఎన్నేళ్లకెన్నాళ్లకు నేను నీకు గుర్తుకొచ్చాను?'' అంటూ శ్యామలను లోపలికి ఆహ్వానించింది. తానూహించిన దానికంటే గొప్పగా వున్న ఆ డీలక్స్ త్రిబుల్ బెడ్ రూం ఫ్లాట్‌ని ఇంట్లోని ఖరీదైన ఫర్నిచర్‌నీ పరిసరాలనూ కళ్లు విప్పార్చి ఆశ్చర్యంగా చూస్తూ అనుకుంది శ్యామల- 'ఎలాంటి స్థితి నుండి ఎలాంటి స్థితికొచ్చింది సుశీల? అవును- నా ఓడలు బళ్లయ్యాయి. సుశీల బళ్లు ఓడలయ్యాయి. ఈ కాలగమనంలో ఏదైనా జరగొచ్చు. ఎవరిలో ఎలాంటి మార్పయినా సహజమే'

''ఊరక రారు మహానుభావులన్నారు. ఏదో పెద్ద పనిమీదే వచ్చినట్టున్నావు. అయినా, ఈ బీద సుశీలతో నీకేం అవసరం పడ్తుందని నన్ను వెదుక్కుంటూ రావడానికి? ఒకనాడు నాకవసరపడి నీ ఇంటికొచ్చి అడిగి లేదనిపించుకున్నాను. ఆనాడావిరైన అభిమానం మళ్లీ నీ ముఖం చూడలేనంతగా బాధించింది శ్యామలా! నువ్వెదుర్కొంటున్న కష్టాలూ, కడగండ్లు అన్నీ వింటూనే వున్నాను. ఇప్పుడన్నయ్యగారి ఆరోగ్యమెలా వుంది? సారిక,




మదాహంకారావికి దేవుడే కళ్లెం వేసి, కళ్లు తెరిపించాడనిపిస్తోంది. విద్య తెచ్చిన వినయంతోబాటు తల్లిదండ్రుల నుంచి పుణికిపుచ్చుకున్న సంస్కారమేగాక, మంచి ఒడ్డూపొడుగుతో మల్టీ నేషనల్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్న శ్రవణ్‌కి కోరిన కట్నకానుకలతో పిల్లనిస్తామని, ఎన్నో స్రవంతి ఉద్యోగాలు చేసి, కుటుంబాన్ని ఆదుకుంటున్నారని విన్నాను.'' మాట్లాడ్తున్న సుశీల శ్యామల కళ్లు తుడుచుకోవటం గమనించి, ''ఊరుకో శ్యామా! జీవితంలో మార్పు సహజం. కాలమొక్కరీతి గడవదెవ్వరికీ అన్నాడో మహానుభావుడు. ఆ సత్యాన్ని ఆకళింపు చేసుకోలేక, మనం

## అదే సమస్య

ఏవో రెండు సినిమాలు సక్సెస్ సాధించినంత మాత్రాన హీరో, హీరోయిన్లు భుజాలెగరేసుకు తిరగడం మంచిది కాదంటోంది పూజాబాత్రా. విరాసత్ సినిమా సక్సెస్‌ని నేను నా ప్రయోజనాలకు వాడుకోదలుచుకోలేదు. అన్నట్టు నేను పొడవుగా ఉంటాను. నా ఎత్తుకి తగ్గట్టుగా హీరోల్ని ఎంపికచేసుకోవడం కష్టంగా ఉంది నిర్మాత, దర్శకులకు' అని చెబుతోంది పూజా.



అజ్ఞానంలో పడి కొట్టుకుంటాం గానీ మార్పు సహజమే కదా! కాలానికి'' అన్నది ఓదార్పుగా.

''సుశీలా! ఐశ్వర్యంలో పుట్టి, పెరిగిన నేను అహంకారంతో, అతిశయంతో నిన్నెంతగా అవమానించి, బాధపెట్టిందీ నాకు తెలుసు. నా కళ్లు తెరిపించటానికే ఇంతటి పెను తుపానుని నా జీవితంలో సృష్టించాడు భగవంతుడు. ఆయనిప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. ఫిజియోథెరపీతో కాలూ చెయ్యీ రాగలవన్నారు డాక్టరు. ఈ పరిస్థితుల్లో ఈ ఆడపిల్లల పెళ్లిళ్లెలా చేయగలమన్న బెంగతో ఆయన కృంగిపోతున్నారు. ఏ జన్మలో ఎవరికి అపకారం చేశామో, ఉప్పెనలో కొట్టుకుపోయినట్టు ఆస్తంతా పోయింది. స్వంత ఊళ్లో రెండెకరాల భూమి మాత్రమే మిగిలింది. ఆయనకీ స్వచ్ఛమైన గాలీ, ఆ నీళ్లూ ప్రశాంత వాతావరణంలో మన ఆరోగ్యం మెరుగవుతుందనిపిస్తోంది. భారీగా కట్నకానుకలిచ్చి, నా కూతుళ్ల పెళ్లిళ్లు చేయలేను. సుశీలా! నా అతిశయమూ, అహంకారమూ నా కూతుళ్లకి రాలేదు. ఆనాడు శ్రవణ్‌ని మా ఇంట్లో ఆశ్రయమీయనందుకు సారిక మమ్మల్ని నిందించింది. నా సంకుచిత్వాన్ని ఛీదరించుకుంది. ఇలా అడగటానికి ఎంతో సిగ్గుపడుతున్నాను. నీది పెద్ద మనసు అని నాకు తెలుసు. నీ కొడుకులు రత్నాలు. నీ మాట జవదాటరు. సారికను నీ కొడుక్కి చేసుకో. జన్మజన్మలకీ నీకు రుణపడి వుంటాను'' తన చేతులు పట్టుకుని అర్థిస్తోన్న శ్యామలను చూస్తూ అనుకుంది సుశీల. 'పదేళ్ల నాడు ధనగర్వంతో, అతిశయంతో విర్రవీగిన ఆ శ్యామలేనా ఈమె? ఆనాడు నా దరిద్రాన్ని పరిహసించింది. లేమిని చూసి నవ్వింది. ఆనాడు తనింట్లో కనీసం పేయింగ్ గెస్ట్‌గానైనా వుంచుకోవటానికి సైతం ఇష్టపడని నా కొడుక్కి ఈరోజు కాళ్లు కడిగి, తన కూతుర్ని కన్యాదానం చేస్తానంటోంది. ఇదంతా కాలమహిమ కాదూ! ఆలోచనల్లోంచి తేరుకుని-

''అరె! అంతలా ప్రాధేయపడాలా శ్యామా! కష్టాలు ఈరోజు నీకు వస్తే, రేపు నాకు రావచ్చు. కష్టాల్లోనే ఓర్పు, సంయమనం అవసరమవుతాయి. నామీద నమ్మకంతో వచ్చావు సహాయం చేస్తానని. శ్రవణ్‌ని, మావారిని సంప్రదించి, చెబుతాను'' అన్నది సుశీల.

★ ★ ★

''సుశీ! ఆమె నిన్నెంత అవమానించిందానాడు? ఈరోజు మన పరిస్థితులు బాగుపడి, మంచి స్టేటస్‌లో వున్నామని, కూతుర్నిస్తానొచ్చిందిగానీ, లేకుంటే వచ్చి, ఇలా అడుగుతుందా? ఆ శ్యామల పక్కా స్వార్థపరురాలు. డబ్బు మనిషి. గతంలో ఆర్థికంగా ఎన్నో అవస్థలు పడ్డాం. ఎన్నడైనా నీ కష్టం, సుఖం కనుక్కుందా? ఈ సంబంధం నాకైతే ఇష్టంలేదు. నీ కొడుకూ నువ్వూ ఆలోచించుకోండి'' ఆవేశంగా అని పేపర్ ముఖానికడ్డుపెట్టుకున్నాడు శంకర్రావు.


''అమ్మా! నిన్న మొన్నటి వరకు శ్యామల ఆంటీ అన్న మాటలు చేసిన అవమానాలు తల్చుకుని బాధపడుతూనే వున్నావు. అవన్నీ మర్చిపోయి, ఆవిడొచ్చి ఈరోజు అడగ్గానే ఆవిడ కష్టాలకి కరిగిపోయి, సారికను నీ కోడలిగా చేసుకుంటానంటున్నావు. ప్రత్యేకించి సారిక మీద నాకు విముఖతేం లేదు. ఆ శ్యామలాంటికి కూతురన్న శంక తప్పితే. అన్నిటికన్నా ముందు నీ మాట కాదనే ఆలోచన అసలే లేదు. మా అమ్మ నిర్ణయం ఎప్పుడూ సక్రమమైందే అని నమ్ముతాను'' అన్నాడు శ్రవణ్.

సుశీలకి కొడుకు అన్న మాటలకి ఆనందంతో కళ్లు చెమర్చగా, లేచి శ్రవణ్ తల మీద ప్రేమగా నిమురుతూ ''కన్నా! నేను జీవితంలో చేసుకున్న గొప్ప సుకృతం మీలాంటి కొడుకుల్ని కనటమే. శ్యామల అహంకారం ఆమె కూతుళ్లకి రాలేదు. అందునా నాలుగేళ్లుగా వాళ్లు జీవితానికి సరిపడా కష్టాలు కడగండ్లు చవిచూశారు. నన్నవమానించి బాధపెట్టింది వాళ్లమ్మ అయితే, నీలాంటి ఉత్తముడిని భర్తగా పొందే అదృష్టానికి దూరం చేసి ఆమెని శిక్షించటమేం న్యాయం చెప్పు? అవమానించిన మనిషినే సహాయం చేయమని అర్థించవల్సి రావటం ఎవరికైనా పెద్దశిక్షే. శ్యామల గర్వం, అతిశయం తెల్సిన బంధువులెవరూ కట్నకానుకలాశించకుండా సారికను చేసుకోవడానికి ముందుకు రావటం లేదు. ఆమె చదువు, అందం, సౌజన్యం అన్నిటినీ శ్యామల కూతురన్న అవకరం డామినేట్ చేస్తోంది. ఐశ్వర్యం, హోదా శాశ్వతాలు కావు. ఆప్యాయతలు, అభిమానాలు శాశ్వతమైనవి అనే జీవిత సత్యం ఈనాటికి శ్యామలకర్థమైంది'' అన్నది సుశీల.

''నిన్ను కష్టపెట్టిన వ్యక్తిని సైతం ఇంత ఈజీగా క్షమించి, సహాయం చేయాలనుకోవటం నీకే సాధ్యం మమ్మీ'' సమీర్ అన్నాడు.

''చిన్నా! క్రోధం, పగ, ప్రతీకారం, కక్ష, కార్పణ్యం అవన్నీ మనసుని అశాంతిపాలు చేస్తాయి. క్షమ వల్ల శాంతి, దాని వల్ల ఆరోగ్యం, తద్వారా ఆయుష్షు వృద్ధి చెందుతాయనేది అనుభవజ్ఞులు చెప్పిన మాట. అపకారం చేసిన వారికే ఉపకారం చేయటం వల్ల వారిలో పరివర్తన కలుగుతుంది. అపకారికి ఉపకారం నెపమెన్నక సేయువాడె నేర్పరి సుమతీ అని చిన్నప్పుడు మిమ్మల్ని చదివించలేదూ?'' అన్నది సుశీల.

పేపర్ ముఖానికి అడ్డు పెట్టుకుని ఈ సంభాషణంతా వింటున్న శంకర్రావు అనుకున్నాడు 'భూదేవికున్నంత క్షమా హృదయంగల్గిన సుశీల లాంటి వారి కోసమే పుట్టి వుంటుంది 'క్షమయా ధరిత్రి' అన్న మాట'.



## అనిత ఆశ

**ఇప్పుడు తెలుగులో హిట్ అయిన సింహాద్రిని కన్నడంలో కె.ఎస్.రామారావు నిర్మాతగా 'వీర కన్నడిగ'గా రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోగా పునీత్ రాజ్‌కుమార్ నటిస్తుండగా అనిత హీరోయిన్ పాత్రని పోషిస్తోంది. ఇంతకుమునుపు చిత్రాల్లో ఎంతో స్మార్ట్‌గా కన్పించిన అనిత ఇప్పుడు బొద్దుగా మారిపోయింది. ఈ చిత్రానికి సంబంధించిన ఆడియోకూడా విడుదలైంది. తెలుగులోలాగే కన్నడంలో కూడా తనని ఆదరిస్తారన్న ఆశాభావంతో ఉంది అనిత.**